విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 27 జూన్ 2024   8 పేజీలు

కొత్త ప్రభుత్వంలో కొత్త కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరింది. రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన దినేష్ కుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలోకి కొత్త కలెక్టర్‌గా అన్సారియా నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక హామీలను మ్యానిఫెస్టోలో పెట్టి ప్రచారం చేశారు. హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందేలా పాలన అందించాలి. అదే విధంగా ప్రకాశం జిల్లా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ బాధ్యత కీలకమైంది. మరోపక్క జిల్లా విభజన కూడా జరిగే అవకాశం లేకపోలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా జిల్లాలో ప్రధానంగా సాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం ముగింపు దశకు చేరుకున్నప్పటికీ నిర్వాసితుల సమస్య ఎక్కువగా ఉంది. ముంపు గ్రామాల బాధితులకు ఇవ్వాల్సిన ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇతర సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. కనీసం కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టుకు ఇరిగిపోయిన గేటును ఏర్పాటు చేయడంలో కూడా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కనిగిరి, యర్రగొండపాలెం, పశ్చిమ ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య పట్టి పీడిస్తుంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిమ్జ్, ట్రిపుల్ ఐటి కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అనేక స్కీంలు ముందడుగు వేయలేదు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుతీరింది. నిమ్జ్, ట్రిపుల్ ఐటి, కేంద్రం ద్వారా వచ్చే పలు పథకాల అమలుపై కూడా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారు. మరోపక్క కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇక మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. జిల్లాలో వర్షాధారంపైనే ఆధారపడివుంది. నాగార్జునసాగరు ఆయకట్టు పరిధిలోని రైతులకు రావాల్సిన వాటా ప్రకారం సాగునీరు అందడం లేదు. మరోపక్క నివేశన స్థలాల సమస్య వెంటాడుతుంది. జిల్లాలో ప్రస్తుతం 8 నియోజకవర్గాలకు గాను ఆరు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు జెండా ఎగురవేశారు.

- నేడు బాధ్యతలు స్వీకరణ
- స్వాగతం పలుకుతున్న సమస్యలు
- అందరూ టీడీపీ ఎమ్మెల్యేలు
- వెలుగొండ నిర్వాసితుల సమస్య
- చిన్న, మధ్య ఇరిగేషన్ ప్రాజెక్టులు
- కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్
- కనిగిరి నిమ్జ్
- యూనివర్సిటీ
- డ్రింకింగ్ వాటర్
- పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న పలు సమస్యలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు దీరడంతో ఈ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమంపై జిల్లా ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు. వీటన్నింటిని సమర్ధవంతంగా అమలు జరిపించడంలో జిల్లా కలెక్టర్ బాధ్యత చాలా కీలకమైంది. అనేక సమస్యలు మిగతా 2 లో ...

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా
బాధ్యతలు స్వీకరించిన 'డోల'

సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని ధీమా

2లో

కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి బుధవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం మూడవ బ్లాక్ లో కుటుంబ సభ్యులు, కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి సాంఘిక సంక్షేమ వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ గ్రామ సచివాలయ వాలంటీర్ల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

– విశాలాంధ్ర, టంగుటూరు

సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి 3 లో..

డ్రగ్స్ రహిత సమాజం
యువత వల్లే సాధ్యం

- దేశ భవిషత్తు మీ చేతుల్లోనే
- ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి
- మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - వేటపాలెం : దేశ భవిషత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విద్యార్థులకు తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కొత్తపేట రావి సుబ్బరాయుడు కళ్యాణ మండపంలో బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల మిగతా 2 లో ...

డయేరియా వ్యాప్తిని అరికట్టేలా చర్యలు

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సీహెచ్ శ్రీధర్



విశాలాంధ్ర - బాపట్ల : డయేరియా వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఆదేశించారు. డయేరియా నిర్మూలనపై మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రజలలో అవగాహన కల్పించడంతోనే డయేరియా వ్యాప్తిని నిర్మూలించగలమని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో ఐదేళ్లలోపు చిన్నారులు డయేరియా సోకి ప్రతి ఏటా 5.8 శాతం మృతి చెందుతున్నారని వివరించారు. గతేడాది జిల్లాలో 175 కేసులు నమోదయ్యాయన్నారు. ముఖ్యంగా చిన్నారులలో డయేరియా మరణాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆదేశించారు. జిల్లాలో 1.16 లక్షల మంది చిన్నారులు ఉన్నారని,ఇంటింటికి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జూలై 1 నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు.జూలై 15 నుంచి ఆగస్టు 16వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఆరోగ్య సమితి సమావేశాలు జరపాలన్నారు. శివారు కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాగునీరు కలుషితం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శ్రీధర్ అన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరఫరా చేసే తాగునీరు ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. తాగునీటి చెరువులు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోవాలన్నారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. వర్షాకాలం సమీపించినందున చెరువులలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నీటి శుద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీశాఖల అధికారులు నిర్లిప్తంగా ఉండరాదని హెచ్చరించారు. అనుబంధశాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. డయేరియా సోకితే ప్రజలకు కలిగే నష్టంపై అవగాహన కల్పించాలని, అవగాహన కల్పించడంతోనే వ్యాధి వ్యాప్తిని పూర్తిగా నిర్మూలించగలమని ఆయన పలు సూచనలు చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ,వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు,డిపిఓ రవికుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, మహిళ,శిశు సంక్షేమశాఖ పిడి ఉమా తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిని అభినందించిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో నరేంద్ర మోదీని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి అభినందించారు. అనంతరం ప్రధానితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధులు, ప్రత్యేక హెూదా, పలు అంశాల గురించి చర్చించారు.

లోక్ సభ స్పీకర్‌కు అభినందనలు

విశాలాంధ్ర-ఒంగోలు : రెండవ సారి లోక్ సభ స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా ఓం బిర్లాని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎపికి చెందిన టిడిపి ఎంపిలు పాల్గొన్నారు.

విద్యతోనే రాష్ట్ర అభివృద్ధి

- ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : విద్యావంతులతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యమవుతుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు స్కూల్ కిడ్స్ ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే సంజన, మండల విద్యాధికారిణి కరుణ, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పామూరు, సిఎస్పురం మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయల్ల నారాయణరెడ్డి, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్, హుస్సేన్ రావు యాదవ్, గంగరాజు యాదవ్,ఉప్పలపాటి హరిబాబు, వనపర్తి వెంకటేశ్వర్లు,షేక్ కాజా రహమతుల్లా పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వంలో కొత్త కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

ఎదురు చూస్తున్న సమయంలో అన్సారియా నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లా నైస్వర్గిక స్వరూపం జిల్లాలోని పరిస్థితులు, సమస్యలను, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసి జిల్లా అభివృద్ధిలో అన్సారియా పాత్ర కీలకం కాబోతుందని చర్చ జరుగుతుంది. గత ప్రభుత్వంలో అధికారులు ఆయా శాఖల్లో తిష్టవేసి ఉన్నారు. అధికారుల బదిలీలు కూడా ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. జిల్లా స్థాయి అధికారుల నుంచి పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారుల్లో కూడా బదిలీలు జరగనున్నాయి. మొత్తం మీద కొత్త ప్రభుత్వంలో కొత్త అధికారులతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో జిల్లా అభివృద్ధి ఏ మేరకు ముందుకు తీసుకెళ్తారోనని ఆశతో ఎదురు చూస్తున్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 'డోల'

విశాలాంధ్ర-టంగుటూరు: కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి బుధవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం మూడవ బ్లాక్ లో కుటుంబ సభ్యులు మరియు కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సాంఘిక సంక్షేమ వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ గ్రామ సచివాలయ వాలంటీర్ల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా సింగరాయకొండ లో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నడపబడుచున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సిఇసి 80 సీట్లు తో పాటు ఎంపీసీ 40 సీట్లు బైపిసి 40 సీట్లు అదనంగా మంజూరు చేస్తూ పైలెట్ ప్రాజెక్టు కింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాలకు సరఫరా చేయబడిన కూరగాయలు పండ్లు, గుడ్లు, మొదలు సామాగ్రి తాజాగా విద్యార్థులకు అందజేసేందుకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ను మంజూరు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్ పై మంత్రి సంతకాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీకి చెందిన బిల్లులు 2019-24 వరకు మొత్తం 243.34 కోట్లు ఉన్నాయని మంత్రి వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా షెడ్యూలు కులాల సమగ్రాభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని వికలాంగులకు ప్రత్యేక పాఠశాలలు హాస్టల్లు స్కాలర్షిప్లు మంజూరు చేయడమే కాకుండా వారి జీవనోపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గ్రామ వార్డు సచివాలయాల ప్రధాన కార్యదర్శి అజయ్ జెన్ సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఇతర అధికారులు ఉద్యోగులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

మంత్రికి అభినందనలు తెలిపిన టంగుటూరు టీడీపీ నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమము గ్రామ సచివాలయ వాలంటీర్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామికి టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామన్ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రామ గోపి మక్కిన వెంకట్రావు ఈదర ప్రభాకర్ బొజ్జ శ్రీను కస్సుర్తి భాస్కర్ పాల్గొన్నారు.

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని మర్యాదపూర్వకముగా కలసిన కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : రోడ్లు భవనాల శాఖామాత్యులు బీసీ జనార్దన్ రెడ్డిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు మర్యాద పూర్వకముగా కలిశారు. బుధవారం అమరావతిలో సచివాలయంలోని జనార్దన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కోటపాటి జనార్దన్ రావు కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర-దర్శి : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ పి. సంధ్యారాణి బుధవారం తెలిపారు. ఈ కోర్సు కోసం దరఖాస్తు చేసుకొనుటకు 10వ తరగతి పాస్ అయినవారుతో పాటు ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు 2023 ఆగస్టు 31 వ తేది నాటికి 15 నుండి 22 సంవత్సరాలు మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంగ్లీషు చదివిన వారికి మున్సిపాలిటీ లలో చదివిన వారికి 75-25 నిష్పత్తిలో సిట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు .ఏ ఎన్ జి ఆర్ ఏ యు .ఏసీ .ఇన్ అనే వెబ్ సైట్లో జూన్ 1 వతేది నుండి జూన్ 30వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించబడునని స్థానికులకు ఎవరికైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్డ దర్శివ్యవసాయ పాలిటెక్నిక్, దర్శిలో సంప్రదించవలసిందిగా తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

సీఐ ఆవుల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-మార్కాపురం : మద్యం, డ్రగ్స్, మత్తు తదితర వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో ఉన్నత స్థితికి చేరుకునే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు విద్యార్థులకు ఉద్భోదించారు. మత్తు పదార్థాల వ్యసనాలకు వ్యతిరేకంగా బుధవారం జార్జి ఫార్మసీ కళాశాలలో సదస్సు జరిగింది. అనంతరం విద్యార్థులతో పట్టణంలో ప్రదర్శన సాగింది. మత్తు పదార్థాల జోలికి వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని కావున వాటికి దూరంగా మెలగాలని విద్యార్థులు బ్యానర్లు పట్టుకొని ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్‌కె అబ్దుల్ రహిమాన్, జార్జి ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

'శ్రీ ప్రతిభ' విజయ కేతనం

విశాలాంధ్ర - ఒంగోలు : అడ్వాన్స్ సప్లిమెంటరీ ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. గొర్ల శృతి 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. చిన్నపరెడ్డి వెంకట తరీష 466 మార్కులు, బాదం యోగ లక్ష్మి, ఏ వెంకట ప్రసాద్, ఎస్ బాలకృష్ణ, కె.వెంకట కళ్యాణ రామ్, లవ్వూరి శ్రీ మహాలక్ష్మి, నాగినేని లక్ష్మీ దీపిక, కొణిజేటి వెంకట సాయి పూజిత 465 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో 440 మార్కులు గాను వెలుగు హర్షిని 433 మార్కులు, ది స్నేహ రెడ్డి 420 మార్కులు సాధించారు. 464 పైగా మార్కులను 17 మంది, 463 మార్కులకు పైగా 26 మంది, 462 కు పైగా మార్కులను 33 మంది, 461 మార్కులకు పైగా 39 మంది సాధించారు.

డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

వినియోగం అనేది ప్రపంచ దేశాలకు తీవ్రమైన సమస్యగా మారిందని, మాదకద్రవ్యాలకు ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే నన్నారు. మాదక ద్రవ్యాలు ఒక వ్యసనం వంటిదని, దానికి అలవాటు పడితే బానిసలుగా మారతారని, ఒక్కసారి వాటికి బానిసలు అయితే వారి స్థిరత్వం కోల్పోయి దొంగతనాలు ఇతర నేరాలకు పాల్పడతారని వారి ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. అంతేకాక మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై మానసిక , ఆరోగ్యం అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం చట్ట ప్రకారం నేరమని, అలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు.దేశ భవిషత్తు యువత, విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థుల ఉజ్వల భవిషత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమము నిర్వహించామని యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని,ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎవరైన మాదకద్రవ్యాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తీసుకు వచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్న, విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్‌ఓ కి లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు, యస్.ఇ.బి టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి సమాచారం అందించాలని, సంఘంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ వంతు పాత్ర ప్రజలు పోషించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని,డ్రగ్స్ ను దరి చేరనీయమని, ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోమని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి.ప్రసాద్,డిసీఐసీ కన్వీనర్ దాసరి ఇమ్మానియల్, న్యాయవాదులు శ్రీకాంత్, భానుప్రకాష్, వివిధ కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనిచేస్తున్న శాఖకు మంచిపేరు తీసుకురావాలి

కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు బాధ్యతతో విధులు నిర్వర్తించి, పనిచేస్తున్న శాఖకు మంచిపేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కారుణ్య నియామకాల కింద 16 మందికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నియామక పత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమకు కేటాయించిన శాఖల్లో అంకిత భావంతో విధులను నిర్వర్తించాలని నియామక పత్రాలు అందుకున్న వారికి సుచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, పరిపాలనాధికారి శ్రీకాంత్, సూపరింటెండెంట్ మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-కొమరోలు : మార్కాపురం డివిజన్ గిద్దలూరు నియోజక వర్గం కొమరోలు మండలంలో వీఆర్ఏల నూతన కమిటీని ప్రకాశం జిల్లా వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు అధ్యక్షతన ఎన్నుకున్నారు. అదేవిధంగా వీఆర్ఏల సమస్యల గురించి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో చర్చించుకున్నారు. అదేవిధంగా కొమరోలు మండలంలో మండల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షులుగా పుట్ట వీరాంజనేయులుని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా జాజం రాజేశ్వరిని సయ్యద్ హబీబా లను సెక్రెటరీగా అంచల విజయబాబుని ట్రెజరర్‌గా బందెల ఆంతోనిని మరియు భోగరాజు భారతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కావున జిల్లా కమిటీ తరఫున వీరికి అభినందనలు తెలియ జేయడం జరిగింది. అదేవిధంగా మండల అధ్యక్షుడు పుట్ట వీరాంజనేయులు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బూట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎస్సీ కాలనీలో గల, ఏఏ ప్రాథమిక పాఠశాలలోని 97 మంది విద్యార్థులకు, యూనిఫారం దుస్తులు , పాఠ్యపుస్తకాలు,స్కూల్ బ్యాగులు, బూట్లను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాయం కాశిరెడ్డి ఉపాధ్యాయులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన, నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్‌కేజి మస్తాన్, రహీం, సాయి లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

డీపీఎల్ఓ ఆర్.పద్మ పర్యటన

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని పలు గ్రామాలలో డిపిఎల్ఓ ఆర్ పద్మ పర్యటించారు. వర్షాకాలంలో త్రాగునీటి ద్వారా సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు గ్రామాల పంచాయతీ అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా త్రాగునీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకులు చెరువులు పంప్ సెట్ల వద్ద శానిటైజేషన్ ఉండాలని హెచ్చరించారు. నీటి ద్వారా సంక్రమించే డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా వాటర్ హెడ్ ట్యాంకులను బ్లీచింగ్ తో శుభ్రం చేసుకోవాలని తెలిపారు. టంగుటూరు పంచాయతీ వద్ద ఉన్న వాటర్ హెడ్ ట్యాంకును పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌ను మరియు జమ్మలపాలెం, కాకుటూరు వారి పాలెం చెరువులను సందర్శించారు. ఈ

కార్యక్రమంలో టంగుటూరు పంచాయతీ ఈవో జగదీష్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రులకు అభినందనలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఏపీ సచివాలయంలో బుధవారం మంత్రివర్యులు జనార్దన్ రెడ్డి కలిసి నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధిపై చర్చించారు. దర్శి నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తీసుకొని ప్రాధాన్యత క్రమంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రోడ్లను పూర్తి చేసేందుకు సహకరించాలని మంత్రివర్యులు జనార్దన్ రెడ్డి దర్శి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంత్రినీ కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని అద్వానంగా ఉన్న రోడ్లపై త్వరలో ఎస్టిమేట్లు తయారుచేసి పంపించాలని కోరినట్లు వివరించారు. దర్శి అభివృద్ధిలో భాగమైన రోడ్ల అభివృద్ధి ముఖ్యమైన అంశంగా ఆనాడు ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ప్రజలకు దర్శి అభివృద్ధికి ఇచ్చిన హామీలలో భాగంగా నేడు మంత్రి కోరడం జరిగిందన్నారు. అందుకు మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సానుకూలంగా స్పందించడం పట్ల దర్శి ప్రజల తరఫున మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, డాక్టర్ లక్ష్మీతో పాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య, జిల్లా టిడిపి యువనాయకులు దామచర్ల సత్య, మాజీ శాసనసభ్యులు పోతుల రామరావు, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు ఇతర తెలుగుదేశం నేతలు పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంత్రి బాల వీరాంజానేయస్వామికి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిబాల వీరాంజనేయ స్వామి బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఏపీ సచివాలయంలో బుధవారం మంత్రివర్యులు స్వామి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లాకు కీలకమైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా అనుభవజ్ఞులు సీనియర్ నాయకులైన బాల వీరాస్వామికి దక్కడం మన జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభిప్రాయపడ్డారు. పేద ప్రజల అభివృద్ధికి దర్శి ప్రాంతా అభివృద్ధికి మేలు చేకూరుతుందన్నారు. నన్ను ఒక సోదరిగా స్వామి దర్శి ప్రాంతా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని హామీ ఇచ్చారన్నారు. మన జిల్లా అభివృద్ధికి దోహదపడే మంత్రి పదవులు మన స్వామి మా బాబాయి గొట్టిపాటి రవికి అప్పగించిన ప్రియతమ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి లలిత సాగర్ దర్శిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై మంత్రి స్వామితో చర్చించారు. ఈ కార్యక్రమం పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

- దేవదాయ, అగ్రిగోల్డ్ ఆస్తులు కాపాడాలి
- ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే సహించేది లేదు
- మండల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు :

బొట్లగూడూరు వైద్యశాలలో డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని, అధికారులు నిర్లక్ష్యం విడనాడి బాధ్యతగా ప్రజల సమస్యలు తీర్చాలని, ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంగసాని లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, దేవాదాయ, అగ్రిగోల్డ్ భూములను కాపాడాలని, అగ్రిగోల్డ్ సంపదను నరికి సొమ్ము చేసుకున్న ప్రతి ఒక్కరిని వదిలిపెట్టేది లేదని, విచారణ జరిపించి కేసులు నమోదు చేయిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి విద్యుత్ సమస్య ను తీర్చాలని, పోస్టుమార్టం గది నిర్మించి ఇక్కడే నిర్వహించాలని ఎంపీటీసీ బొల్లా నరసింహారావు సభ దృష్టికి తెచ్చారు. జీరో ఖాతా వలన దాదాపు 6000 ఎకరాలుకు పాస్ పుస్తకాలు లేక సంక్షేమ పథకాల రాయితీలు ను రైతులు పొందలేకపోతున్నారని పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ సమావేశం దృష్టికి తెచ్చారు. అలాగే నర్ర మారెళ్ళ పంచాయతీలో దాతలు వేయించిన బోర్లకు ప్రభుత్వము నుండి బిల్లులు పొందిన వారి నుండి రికవరీ చేయించి ప్రభుత్వ ఖజానాకు జమ చేయించాలని, కొన్ని పంచాయితీలలో పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారని, ఎంపిటిసి బొల్ల నరసింహారావు అన్నారు. పట్టణంలోని అంకాలమ్మ వీధిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేదని,. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని, ఆట స్థలము కేటాయించాలని ఎంపీటీసీ ఆకుపాటి కోరారు. తూర్పు కట్టకిందపల్లి పంచాయతీలో కరోళ్ళపాడు రోడ్డు 2019లో మంజూరు అయిందని, టెండర్ పొందిన కాంట్రాక్టర్ కల్వర్టులు నిర్మించి రోడ్డు పనులు చేపట్టకపోవడంతో ఆ రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందని పంచాయతీ మెంబర్ పాలపర్తి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ నీరు కట్టు వేణు గత సంవత్సరం నుండి కనిపించడం లేదని, పంచాయితీ సమావేశాలు నిర్వహించడం లేదని పాలపర్తి వెంకటేశ్వర్లు అధికారులు దృష్టికి తెచ్చారు. సాగర్ నీరు కొన్ని గ్రామాలకు సరఫరా లేదని, నిర్మించిన ట్యాంకులు నిరుపయోగముగా ఉన్నాయని, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులకు గౌరవం లేదని పని మీద వెళ్తే కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా చేస్తున్నారని ఎంపీటీసీలు, సర్పంచులు బొల్ల నరసింహారావు, దారపనేని కొండబాబు, మలినేని శ్రీనివాసులు, గోళ్ళ వెంకటేశ్వర్లు, కందుల శ్రీనివాసులు రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు అధికారులపై ధ్వజమెత్తారు. సమావేశంలో ఎంపీడీవో పి పుట్టారెడ్డి, తహసిల్దార్ షేక్ షాకీర్ భాష, ఉపవిద్యాధికారి చంద్రమౌళి, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, ఐసిడిఎస్ కనిగిరి ప్రాజెక్టు అధికారిని సరోజిని, యు ఆర్ డి బ్రహ్మానంద రెడ్డి,వ్యవసాయ అధికారిని రాధా, విద్యుత్తు, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు పోతుల రామారావు అభినందనలు

విశాలాంధ్ర-టంగుటూరు : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నూతనంగా మంత్రి బాధ్యతలు స్వీకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, రవాణా శాఖ మంత్రి బి జనార్దన్ రెడ్డిలకు పుష్పగుచ్ఛాలను అందజేసి కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మంత్రిత్వ శాఖలో సమర్ధవంతంగా పనిచేసే రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పోతుల రాజేంద్రప్రసాద్ రావూరి సతీష్ చదలవాడ వేణు చెడిపోతు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కురిచేడులో పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర-కురిచేడు : ప్రకాశం జిల్లా ఉప విద్య అధికారి రోజ్ రాణి కురిచేడు మండలంలో గత రెండు రోజులుగా పాఠశాలలను తనిఖీలు చేస్తున్నారు. మంగళవారం మండలములో పడమట నాయుడుపాలెం ఈవై కాలనీలోని ఉన్న పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. బుధవారం కురిచేడు ఎన్ఎస్పి కాలనీలో ఉన్న వైఎస్ఆర్ జడ్పీ హైస్కూలు తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. వీరి వెంట ఎంఈఓ వస్త్రం నాయక్ సుబ్బారావు ఉన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పరిపాలనా కేంద్రమైన ప్రకాశం భవనంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనులు చేపట్టినట్లు కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. వీటికి సంబంధించిన శిలా ఫలకాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రకాశం భవనానికి వచ్చే సందర్శకులు. ప్రజల సంఖ్య తగ్గినందున గ్రానైట్ ఫ్లోరింగ్, విద్యుత్ వైర్ల మార్పిడి, మెట్ల రెయిలింగ్ మరియు ల్యాండింగ్ రంగులు వేసే పనులు, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ల ఛాంబర్ల మరమ్మతు పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. శ్రీమతి.ఆర్.శ్రీలత, ఏ.పి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, పబ్లిక్ హెల్త్అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అరివేముల ఎంపీపీఎస్ స్కూల్లో బోయన రాయుడు తండ్రి మాల కొండయ్య జ్ఞాపకారం విద్యార్థులందరికీ ఎస్ఎంసి ఛైర్మన్ సమక్షంలో అరివేముల మరియు నోట్ బుక్స్, పెన్స్,పెన్సిల్స్, స్కేల్స్,బుక్ కవర్స్ మొదలైనవి విద్యార్థులకు అందించారు. ఈ కార్యకమంలో ఎస్ఎంసి చైర్పర్సన్ మహబూబ్ బాషా పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం మండల వాసికి డాక్టరేట్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : క్రీడలపై పరిశోధనలు చేసినందుకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాకం చౌదయ్య అను త్రిపురాంతకం మండలం గణపవరం వాసికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడా విభాగంలో అసోసి యేట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న పరిశోధన డైరెక్టర్ డాక్టర్ జాన్సన్, సహాయకులు జిపి రాజు పర్యవేక్షణలో పరిశోధనలు నిర్వహించారు. అందుకుగాను పరిశోధన విజయవంతంగా ముగించినదుకు గాను క్రీడా విభాగాధిపతి ప్రొఫెసర్ కిరణ్మయి అభినందించి చౌదయ్యక్ డాక్టరేట్ పట్టా అందించారు.

అంగన్వాడీ కేంద్రాలకు పెరుగుతున్న ఆదరణ

- ఆకట్టుకునే అంశాలతో విద్యాబోధన
- ఏటా పెరుగుతున్న చిన్నారులు

విశాలాంధ్ర-పీసీపల్లి : బుడిబుడి అడుగులు వేసే చిన్నారులు ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ.. అక్షరాలు నేర్చుకునేందుకు అంగన్‌వాడీ కేంద్రాల బాట పడుతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా బోధిస్తూ అంగన్‌వాడీ టీచర్లు వారెవ్వా.. అనిపించు కుంటున్నారు. వివిధ ఆట వస్తువులు, చార్టులను తయారు చేసి చిన్నారులకు శ్రద్ధతో విద్యనందిస్తున్నారు. మూడేళ్ల వయస్సు నుంచే చిన్నారులను మురిపిస్తూ.. నూతన విద్యకు శ్రీకారం చుడుతూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు పిసిపల్లి మండల వ్యాప్తంగా 57 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి అందులో కొన్ని అద్దె భవనాలు మరికొన్ని ప్రభుత్వ శాఖకు అనుసంధానంగా కొనసాగుతున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అంగన్వాడీ సెంటర్లలో పిల్లల సంఖ్య పెరిగిందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించడం తల్లిదండ్రుల సహ కరించడంతోనే విజయవంతం అవుతున్నా మని సూపర్వైజర్ జరీనా తెలిపారు.

గర్భిణులు, బాలింతలకు అవగాహన

గ్రామాల్లో గర్భిణులు బాలింతలు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి చెబుతున్నారు. పోషక విలువలున్న పౌష్టికాహారాన్ని అందిస్తూ తగు సూచనలు సలహాలు ఇస్తున్నారు. కాగా చిన్నారులకు ఎంత చెప్పినా వారు చెప్పిందే వేదం అన్న మాదిరిగా వ్యవహరిస్తుంటారు. కానీ వారికి అర్థమయ్యే రీతిలో ఆటలు పాటలు కథలు చెబుతూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం..

- ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా

ఆట పాటలు కథలతో పాటు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాం. ఇటు పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటూ.. అటు అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించేలా అవగాహన కల్పిస్తున్నాం. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలి. వాటిలో చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. రోజువారీగా పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.

అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలి

- పాత పద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్మెంట్ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : దేశ రక్షణను పణంగా పెట్టే అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేసి పాత పద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్మెంట్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి డిమాండ్ చేశారు. పొదిలిలో బుధవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కరుణానిధి మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థను సైతం ప్రైవేటీకరణకు పూనుకోవడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందని, కేవలం నాలుగు సంవత్సరాలు మాత్రమే ఉపయోగించుకుని తర్వాత ఇంటికి పంపి వారికి ఎటువంటి పెన్షన్, ఇతర సదుపాయాలు లేకుండా చేయడం చూస్తుంటే బిజెపికి దేశ రక్షణ పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దేశ రక్షణ వ్యవస్థను ప్రైవేటు వారికి అప్పగించరాదని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ పథకం పట్ల ఇప్పటికే దేశ వ్యాప్తంగా యువత నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయినా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు.రక్షణ శాఖలో ఖాళీగా ఉన్న 1,04,653 పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అగ్నిపత్ పథకం ద్వారా వంద మందిని ఆర్మీలోకి తీసుకుంటే, వారిలో 25 మందిని మాత్రమే పర్మినెంట్గా ఆర్మీలోకి తీసుకుంటారనీ. మిగిలిన 75 మంది (అనగా రిక్రూట్ అయిన మొత్తం సైనికుల్లో 75శాతం) నాలుగేళ్ల తర్వాత, 11 లక్షలు తీసుకొని బయటకు పోవాల్సి వస్తుందనీ తద్వారా దేశ రక్షణకు ముప్పు ఏర్పడుతుందని అరాచక శక్తులు పెరుగుతాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న మోడీ బిజెపి ప్రభుత్వం కుయుక్తులు మాని అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పుట్ట సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్ కళ్యాణ్, స్టాలిన్, అశోక్, యువకులు పాల్గొన్నారు.

శక్తి సదన్‌కు సూర్యశ్రీ ట్రస్ట్ నిత్యావసర వస్తువుల వితరణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : హౌసింగ్ బోర్డ్ లోని శక్తి సదన్ (హోం)కు సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజ్ కుమార్ కనపర్తి ఆర్థిక సహకారంతో బియ్యం బస్తాలు నూనె డబ్బాలు కందిపప్పు తదితర నిత్యవసర వస్తువులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ అరుణ్ అక్క హోమ్ లో వృద్ధులు పిల్లలు ప్రేమ పేరుతో మోసపోయిన యువతులకు ఆశ్రయం కల్పించి వారికి అండగా నిలుస్తున్న హోమ్‌కు 12వేలు విలువ గల నిత్యవసర వస్తువులు అందించామని ఎందరో అభాగ్యులకు ఆశ్రయం కలిగించి అండగా నిలుస్తున్న ఈ హోంకు సూర్యశ్రీ ట్రస్ట్ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మహిళ అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు టి అరుణ మాట్లాడుతూ సూర్యశ్రీ ట్రస్ట్ నిస్వార్థమైన పేదలకు వైద్య ఖర్చులకు ఉన్నత చదువులకు జీవనోపాధికి ఆర్థికంగా అండగా నిలిచి ఈరోజు మాకు నిత్యవసర వస్తువులు అందించినందుకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు తెలుగు మహిళా నాయకురాలు అరుణ రెడ్డి జనసేన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ఆర్.శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : నేటి యువత చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని రేపల్లె మండల న్యాయ సేవా అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసరావు రాచాబత్తుని అన్నారు.బుధవారంపట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కాలేజీనందు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కాలేజీ నందు రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించడమే ధ్యేయంగా లక్ష్యంగా పెట్టుకోవాలి తప్ప గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలు గురించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విపులంగా వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ పులి శ్రీనివాసరావు,మండల పారా లీగల్ వాలంటీర్ తాహిర్ అహ్మద్, ఉర్దూ ఉపాధ్యాయులు సయ్యద్ అక్బర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి పాలన అందించాలి

- ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : మంత్రిగా రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పాలన అందించాలని చీరాల శాసన సభ్యులు మాలకొండయ్య అన్నారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ,గ్రామ వాలంటీర్లు సచివాలయాల శాఖామంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి బుధవారం సెక్రటేరియట్ తన చాంబర్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ,గ్రామ వాలంటీర్లు మరియు సచివాలయాల బాధ్యతలను స్వీకరిస్తున్న సందర్భంగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మంత్రికి శుభాభినందనలు తెలిపి జీడిపప్పు దండతో సత్కరించారు.

29న కౌన్సిల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్లో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శేషాద్రి తెలిపారు.ఎజెండాలో పొందుపరిచిన 27 అంశాలనుసమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ అధ్యక్షత వహిస్తారని కావున కౌన్సిల్ సభ్యులు,కోఆప్షన్,మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు సమావేశానికి హాజరు కావలసిందిగా కమిషనర్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో
ఒకరికి తీవ్ర గాయాలు,ఇద్దరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని 216 జాతీయ రహదారి మన్నం అపార్ట్‌మెంట్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.ఆగి ఉన్న లారీని వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొనటంతో

ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి.ముగ్గురు యువకులను రెండు 108 వాహనాల ద్వారా చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.ఇద్దరి యువకుల పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

ఘనంగా మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవం

విశాలాంధ్ర - రేపల్లె : విజయాల మత్తులో ఊగిపోతున్న యువత ప్రాణాలను హరించే మహమ్మారిగా మాదకద్రవ్యాలు నేడు ప్రపంచ వ్యాప్తంగా విశ్వరూపాన్ని తమదైన వికృతరూపంలో ప్రదర్శిస్తున్నాయని రేపల్లె పట్టణ అహమ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ సయ్యద్ తాహిర్ అహ్మద్ అన్నారు.బుధవారం పట్టణంలోని ఉయ్యూరువారిపాలెం రోడ్డులో గల విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయాల భారం,కష్టించి సాధించిన వాటిని నిలుపుకోవడంలో ఎదురవుతున్న ఒత్తిడులను కరిగించేసి,మబ్బుల్లో తేలిపోయే అనుభూతిని అందించే ఒక నిర్వాణం కోసం నగరాలలోని మెరుపు తీగలు అంగలార్చుతున్నారు.అయితే ఆ నిర్వాణం కేవలం తాత్కా

లికమైందే అని గ్రహించే లోపే మనిషిని జీవచ్ఛవంగా పీల్చి పిప్పి చేస్తున్న మాదకద్రవ్యాలు ఎన్ని నిషేధాలు విధించినా ఉరిశిక్షలు విధించినా తగ్గేదే లేదని వికటాట్టహాసం చేస్తున్నాయన్నారు.మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రపంచమంతటా కార్యక్రమాలు జరుపుకోడానికి గాను జూన్ 26వ తేదీని ఐరాస సర్వ ప్రతినిధి సభ 1987లో మొట్టమొదటిసారిగా తీర్మానించిందన్నారు.మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదక ద్రవ్యాల వాడకం లేని అంతర్జాతీయ సమాజాన్ని సృష్టించేందుకు గాను ప్రమాణం చేసే లక్ష్యంతో జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినంగా ఐరాస ప్రకటించిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాలను స్వాధీనపర్చుకుని దేశ దేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం, బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటి చర్యలను పెద్ద ఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోందన్నారు.గడచిన ఐదేళ్లలో భారత్ మాదక ద్రవ్యాల వినియోగం అమితంగా పెరిగిపోయిందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సాజిద్ భాష అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ సీనియర్ జర్నలిస్ట్ ఆర్ శ్రీనివాసరావు,కాలేజీ డైరెక్టర్ రిజ్వాన,అధ్యాపకులు వెంకటేశ్వరరావు,శ్రీనివాసరావు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

అనుమతులు లేని కాలేజీల్లో అడ్మిషన్లు నిలుపుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ స్కూల్స్,కాలేజీల్లో పుస్తకాలు, యూనిఫాం విక్రయించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ,అనుమతులు లేని కాలేజీల్లో అడ్మిషన్స్ నిలుపుదల చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం.సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం సందర్భంగా ఎం.సూర్యప్రకాష్ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలు,స్కూల్స్‌లో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ అమ్మకాలు జరుగుతున్న విద్యాశాఖ అధికారులు అక్రమ అమ్మకాలు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో యధేచ్ఛగా బహిరంగంగా అమ్ముతున్నారు. అమ్మఒడి వచ్చినప్పుడు ఫీజులు కడుదురు ముందు అడ్మిషన్ ఫీజు చెల్లించండి అంటూ 2000 నుంచి 5000 రూపాయలు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నారు.ఇక్కడ చేరినా తర్వాత చదవాలంటే మా దగ్గరే పుస్తకాలు,యూనిఫామ్ కొనాలి బయట కొనడానికి వీల్లేదు,లేదా టీసీ తీసుకొని సర్టిఫికెట్స్ తీసుకొని బయటకు వెళ్లాలి అంటే ఫీజు మొత్తం రూ.20,000 లేదా రూ.30,000 కట్టి వెళ్లాలి అంటూ భయపెడుతూ రూ.3000 నుండి రూ.10000ల వరకు యూనిఫామ్,పుస్తకాల పేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే రేపల్లె పట్టణంలో విద్యాసంస్థల్లో పరిశీలన చేసి పుస్తకాలు,యూనిఫాం అమ్మటాని అరికట్టాలిని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వై.నవీన్,జి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 150 జయంతి వేడుకలు పట్టణంలోని చీల్ రోడ్డు సెంటర్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత దేశంలో దళితులు,బీసీల వంటి సామాజికంగా వెనుకబడిన వర్గాల వారి ఉన్నతికి ప్రభుత్వ పరంగా ఇప్పుడు కొనసాగిస్తున్న అనేక సదుపాయాలు, హక్కులను 19వ శతాబ్దంలోనే తన కొల్హాపూర్ సంస్థాన ప్రజలకు సాహు మహారాజ్ అందించారన్నారు.1894 ఏప్రిల్ 2 న సింహాసనం అధిష్టించిన సాహు,వెనుకబడిన కులాల వారందరికీ పాఠశాలలు,వసతి గృహాలు ప్రారంభించి విద్యా బోధనను ఒక ఉద్యమంగా నడిపారన్నారు.బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి గుదే రాజారావు మాట్లాడుతూ 1902 జులై 26,భారతదేశ చరిత్రలో ఒక చరిత్రాత్మక రోజు ఛత్రపతి సాహు మహారాజ్ ప్రభుత్వం,ప్రభుత్వో ఉద్యోగాలన్నింటిలో వెనుకబడిన వర్గాల వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సంచలనాత్మక ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తురుమెళ్ళ అమ్మేశ్వరరావు మాట్లాడుతూ 1920 మే 3వ తేదిన వెట్టి చాకిరీ వ్యవస్థను రద్దు చేస్తూ చట్టం చేశారు.అంబేద్కర్ అస్పృశ్యుల హక్కుల సాధన కోసం స్థాపించిన మూక్ నాయక్ పత్రికకు ఆర్థిక సాయం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్,కుల నిర్మూలన పోరాట సమితి కన్వీనర్ కోల శరత్, ఏపూరి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం పంచాయితీ సీతారామపేటలో దేవాంగ చేనేత కుటుంబానికి చెందిన పి. సుచరితను అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన దోషులను వెంటనే శిక్షించాలని ఆ సామాజికవర్గ నాయకులు డిమాండ్ చేశారు. సుచరిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించి నిందితులను అరెస్ట్ చేసిన వైనంపై ప్రభుత్వ చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దోషులకు కఠిన శిక్షలు విధించాలని,తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరొకరికి జరుగకుండా

మాదకద్రవ్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ దేవాంగ సాధికారిక సమితి నాయకులు చప్పరం మల్లికార్జున,యెర్రా ధనుంజయ,పులి రాంగోపాల్, పముజుల ప్రదీప్,ఆశం సురేష్,తాళ్ల నరసింహ స్వామి,మారేం మురళీకృష్ణ, మన్నెముద్దు శ్రీనివాసులు,నాప కుమారస్వామి,గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

30న 'జీ'లో ఊరు పేరు భైరవకోన

విశాలాంధ్ర - బాపట్ల : జీ తెలుగు అందిస్తున్న వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఊరు పేరు భైరవకోన ఈ నెల 30న సాయంత్రం 5.30 గంటలకు ప్రసారం కానుంది. ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన సిద్ధమైంది. వీఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య థాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష వెన్నెల కిషోర్, పి.రవికుమర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

ఘనంగా మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - బల్లికురవ : గంజాయి,బ్రౌన్ షుగర్ లాంటి మాదకద్రవ్యాలు వాడటం వల్ల యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని తద్వారా యువతపై వారి తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు చివరికి కన్నీరే మిగులుతున్నాయని సంతమాగులూరు సర్కిల్ సీఐ నరసింహారావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా మాదకద్రవ్యాలు వాడకం వల్ల జరిగే అనర్థాలపై మండల కేంద్రమైన బల్లికురలో సీఐ,ఎస్సై ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలు వాడటం వల్ల కలిగే నష్టాల పై వారికి అవగాహన కల్పించారు.నేడు ఎంతో మంది యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసలై బంగారం లాంటి బతుకులు నేల రాలుతున్నాయని తద్వారా వారి కుటుంబాలలో పెను విషాదం మిగులుతుందన్నారు.మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు విద్యను అభ్యసించడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరన్నారు.నేడు సమాజంలో యువతీ యువకులే అధికంగా చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారన్నారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి,బ్రౌన్ షుగర్ ఇలాంటివి అమ్మిన తాగుతున్న తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే మాదకద్రవ్యాలతోపాటు సిగరెట్,బిడి, గుట్కాకైని,పాన్ పరాగ్ లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రవిశంకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర - పర్చూరు : యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని పర్చూరు సీఐ సీతారామయ్య పిలుపునిచ్చారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.వారికి మత్తు పదార్థాలపై అవగాహన కలిగించారు.అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు సిఐ హితబోధ చేశారు.ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడం మన బాధ్యత అని తెలిపారు. డ్రగ్స్ వాడకం వలన నాడీవ్యవస్థ దెబ్బ తింటుందని తెలిపారు.తద్వారా చదువు పూర్తిగా మరుగున పడిపోయి జీవితం ప్రశ్నర్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు.డ్రగ్స్ వాడిన వారు ఎంతటి దారుణానికైనా ఓడిగడతారని తెలిపారు.ఇటీవల ఈపురుపాలెంలో జరిగిన సంఘటన గురించి ఆయన ఉదహరించారు. మత్తుమందుల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవుపలికారు.డ్రగ్స్ విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో సెబ్ సిఐ భుజంగ రావు,పర్చూరు ఎస్సై రమేష్,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

వేటపాలెం పురవీధుల్లో ర్యాలీ

విశాలాంధ్ర - వేటపాలెం : మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై జి.సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులచే వేటపాలెం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడటం వల్ల అనేక అసాంఘిక చర్యలతో పాటు అమానవీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఇటీవల చీరాలలోని ఈపురుపాలెంలో ఒక యువతిపై దారుణమైన సంఘటన జరిగిందన్నారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసులు నిరంతర కృషి చేస్తున్నారని గంజాయి డ్రగ్స్ వంటి వివరాలు తెలిసినవారు పోలీసులకు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.కార్యక్రమంలో ఏఎస్సై శామ్యూల్ పోలీస్ సిబ్బంది మహిళా పోలీసులు బి.బి.హెచ్. జూనియర్ కాలేజీ అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో...

విశాలాంధ్ర - నిజాంపట్నం : యువత మత్తు పదార్థాలు సేవించించడం వలన భవిష్యత్తు అంధకారం అవుతుందని నిజాంపట్నం ఏ ఎస్సై బాబురావు అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం నిజాంపట్నం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు బానిసులై తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని సూచించారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్, పాన్ పరాగ్,మత్తు పానియాలను వాడటం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.కనుక నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు,వాడకాలను వాడవద్దు అని సూచించారు.మాదక ద్రవ్యాల వైపు యువత ఎవ్వరూ ఆకర్షితులు కావద్దని,లక్ష్య సాధనకు కృషి చేసి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని అయన కోరారు.అనంతరం విద్యార్థులతో పాఠశాల నుంచి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెంలో...

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ హజరత్ బాబు అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చందోలు ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఖాజీపాలెం కె.వి.ఆర్,కె.వి.ఆర్ అండ్ యంకెఆర్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం యువత చెడు వ్యసనాలకు, డ్రగ్స్,మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మత్తు పదార్థాలు,డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.

డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనమన్నారు.దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు.మత్తు పదార్థాలకు,డ్రగ్స్‌కు అలవాటుపడిన వారు తాము ఏమీ చేస్తున్నారన్న విషయాన్ని మరిచిపోయి, విచక్షణ కోల్పోయి,తల్లిదండ్రలను ఎదిరిస్తూ, ప్రేమ పేరుతో బాలికలను వేధిస్తూ, పోక్సో కేసుల్లో నేరస్థులుగా మారుతున్నారని వివరించారు.విద్యార్థులు విద్య ద్వారా ఉన్నత స్థాయిలోనికి వెళ్లిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాలలో...

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ బేతపూడి ప్రసాద్ అన్నారు.జిల్లా ఎస్పీ వకూల్ జిందాల్ అదేశాల మేరకు చీరాల పట్టణంలో విద్యార్థులతో కలసిమాదక ద్రవ్యాల దినోత్సవం సందర్బంగా మత్తు పదార్థాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎస్పీ బేతపూడి ప్రసాద్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల భారిన పడకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు.మత్తు పదార్థాలు మానవుని మెదడుపై చెడు ప్రభావం చూపుతుందని విద్యార్థుల భవిష్యత్తు అందకరమవుతుందన్నారు.ప్రభుత్వం చిత్తశుద్ధితో మత్తు పదార్థాలు అమ్మేవారిని కొనేవారి పట్ల కఠిన వైఖరి పాటిస్తుందని మత్తులో పడి యువత భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల 1వ పట్టణ సీఐ శేషగిరిరావు రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ,విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్లలో...

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాదకద్రవ్యాల నిర్మూలనపై యువతకు అవగాహన కల్పించే విధంగా,మాదక ద్రవ్యాలను సేవించడం ద్వారా ఏ విధంగా నష్ట పోతున్నారో వివరించేందుకు బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమ మైన వ్యసనము ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దుర ఆలవాట్లలు మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైన్నారు.ధూమపానం,మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావం చూపు తుందన్నారు.విద్యార్థులు,యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు.యువత డ్రగ్స్‌కి బానిసలు కాకూడదన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ శ్రీనివాసులు,సెబ్ సీఐ వెంకటేశ్వరరావు ఎస్సైలు పోలీసు సిబ్బంది ఎన్.సి.సి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలకు మట్టి నమూనా సేకరించాలి

- ఎమ్మెల్యే వేగేసన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నియోజకవర్గ మార్కెటింగ్ శాఖ సమీక్షల సమావేశం బుధవారం మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర వర్మ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ తరపున జరుగుతున్నటువంటి భూసార పరీక్షల కొరకై మట్టి నమూనాలు సేకరణ గురించి అలాగే 50శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట,విత్తనాలు రైతులకు సరఫరా చేయుటకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ గ్రామ స్థాయి ప్రతినిధుల వారి సాయంతో కౌలు దారులను గుర్తించి,భూ యజమానులకు కౌలు రైతు చట్టం గురించి అవగాహన కల్పించి,కౌలు దారులకు కౌలు కార్డు అందజేసే విధంగా చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనలు ఆచరణలో పెడతమన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా అదే ఉత్పత్తులు,ఉత్పాదకాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం రాష్ట్రంలోనే అత్యధిక కౌలు రైతు కార్డులు జిల్లాలోనే అందించామని తెలిపారు. కొద్దిరోజులలో కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న రైతు బజార్‌ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షు సలగల రాజశేఖర్ బాబు,జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు నామ శివన్నారాయణ,మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు,మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏవోలు సుమంత్,సత్యానంద్, మార్కెటింగ్ ఏఎంసీ సెక్రెటరీ,గ్రామ వ్యసాయ సహాయకులు,ఉద్యానవన సహాయకులు,మార్కెటింగ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

మీ రాజకీయాలు మార్చుకోకుంటే క్రికెట్ టీమ్...వాలీబాల్ టీమ్ : మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - అద్దంకి : తమకు ప్రతిపక్ష హెూదా కల్పించాలంటూ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పీకర్‌కు రాసిన లేఖపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం స్పందించారు. సభాపతిని లక్ష్యంగా చేసుకుని వక్రభాష్యంతో జగన్ లేఖ రాశారని మండిపడ్డారు. ఆయన బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. జగన్ ఇకనైనా ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలు చేయాలని,లేదంటే ఇప్పుడున్న క్రికెట్ టీం కాస్తా వాలీబాల్ టీం అవుతుందని ఆయనకున్న ఎమ్మెల్యేలను గుర్తుచేస్తూ హెచ్చరించారు. జగన్‌ను ప్రజలు పాతాళానికి తొక్కేశారని,అయినప్పటికీ చంద్రబాబు పెద్దమనసుతో ఆయనకు గౌరవం ఇవ్వాలని ఆదేశించారని,అర్హత లేకున్నా గౌరవం లభించింది. ఆయన వాహనాన్ని కూడా లోపలికి అనుమతించారని పేర్కొన్నారు. అయినప్పటికీ స్పీకర్‌ను లక్ష్యంగా చేసుకుని లేఖ రాసి తన బుద్ధి మారలేదని నిరూపించుకున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే ఆనందబాబుకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వేమూరు శాసన సభ్యులు నక్క ఆనందబాబుని మర్యాద పూర్వకంగా కలిసిన ఏఎన్‌పీఏస్ వ్యవస్థాపక అధ్యక్షులు చార్వాక దళిత నాయకులు కలసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో బాపట్లలో నిర్వహించబోయే జిల్లా స్థాయి దళితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని గురించి చర్చించి నక్క ఆనందబాబు సూచనలు సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మంచాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలు ఇలా..నీరు పారేది ఎలా?

- ■ త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ పనులు
- ■ కాలువల పూడికలతీతలు ప్రారంభించని నీటిపారుదల శాఖ
- ■ సాగు ఎలా అని రైతుల ఆందోళన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. అయితే నీటిపారుదల శాఖ వారు కాలవల మరమ్మతులు చేపట్టకపోవడం రైతులను ఆందోళన కలిగిస్తుంది. విత్తనాలు పోసే సమయానికి కాలువలలో నీరు లేకపోతే ఎలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువల పుడుకి తీత పనులు ఎంతవరకు ప్రారంభించకపోవడం ఏమిటని నీటిపారుదల శాఖ అధికారులను రైతులు నిలదీస్తున్నారు. పూడికతీత పనులను టెండర్ల ద్వారా పిలిచామని గుత్తేదారులు ఇంకా పని ప్రారంభించకపోవడం వల్ల జాప్యం జరుగుతుందని త్వరలో సమస్యను పరిష్కరిస్తామని చెబుతున్నారు. విత్తనాలు పోసే సమయం సమీపిస్తుండటంతో నీరు సక్రమంగా అందుతుందా లేదా అని రైతులు చర్చించుకుంటున్నారు. కాలువలలో గుర్రపు డెక్క వ్యర్థాలు చేరి దుర్వాసన వెదజల్లుతూ దోమలను వ్యాప్తి చేస్తున్నాయి. ముఖ్యంగా గుళ్లపల్లి పంట కాలవలో గ్రామస్తులు తోపుదు బండ్ల చిరు వ్యాపారులు వ్యర్థాలను వేయడంతో కాలువ మరింత దుర్భరమైన దుర్వాసన వెదజల్లుతుంది. పంచాయితీ అధికారులు పలుమార్లు ప్రజలను హెచ్చరించినప్పటికీ పరిస్థితి యదా తథంగానే ఉంటుంది.

అధికారులు తక్షణమే స్పందించి పంట కాలువల మరమ్మత్తులు నిర్వహించి సకాలంలో రైతులకు సాగునీరు అందించాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

వైసీపీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు

- ◈ కోట్ల ప్రజాధనంతో అక్రమ భవనాలు నిర్మించారు
- ◈ అభివృద్ధి మరిచారు..భవనాలు నిర్మించారు...
- ◈ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయం అనధికారిక నిర్మాణంపై మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బుధవారం బాపట్ల పట్టణం టీచర్స్ కాలనీ వద్ద ఉన్న జిల్లా వైసీపీ కార్యాలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. నిర్మాణ పనులు అన్ని పరిశీలించి వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి లేక అధ్వాన స్థితిలో ఉంటే ప్రభుత్వ సొమ్ముతో పార్టీ కార్యాలయాలను అనాధికారికంగా నిర్మించారని ఆరోపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో వైసీపీ కార్యాలయాల అనాధికారిక నిర్మాణాల విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను అడ్డంపెట్టుకుని జిల్లా పార్టీ కార్యాలయాలకు స్థలాలు కోసం ఎకరం,రెండు ఎకరాల స్థలాలు తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ కార్యాలయాలకు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని,ప్రకాశం జిల్లా మినహా రాష్ట్రంలో ఎక్కడ వీటి నిర్మాణాలకు అనుమతులు లేవన్నారు. కొన్ని జిల్లాలలో భవన నిర్మాణాల కోసం అనుమతులు చేశారే కానీ వాటికి అనుమతులు రాలేదన్నారు. ప్రజాస్వామ్యంలో చిన్న గృహం నిర్మించిన,నిర్మాణ పనులకు తప్పనిసరిగా అనుమతులు మంజూరు పొందాలని,అనుమతులు లేకుండా నిర్మిస్తే వాటిపై చర్యలు తీసుకునే అధికారం సంబంధిత శాఖ అధికారులకు ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని అధికారం ఉందని అడ్డదిడ్డంగా అనుమతులు లేకుండా భవనాలను నిర్మించారని వివరించారు. ప్రభుత్వ ధనాన్ని కోట్ల రూపాయలు కొల్లగొట్టి ప్యాలెస్ లాంటి భవనాలు నిర్మించారని ఆరోపించారు. బాపట్ల ఆర్టీసీకి చెందిన భూమిలో వైసీపీ కార్యాల యానికి భూమి పూజ చేసే సమయంలో ఆర్టీసీ అధికారులు అడ్డుకొని వైసీపీ శ్రేణులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సందర్భంలో భూమి వైసీపీ కార్యాలయానికి సంబంధించిందని,తమ పైనే ఫిర్యాదు చేస్తారా అని అప్పటి ఆర్టీసీ డిఎంను బదిలీ చేసిన వైనం అంద రికీ తెలిసిన విషయం అన్నారు. వైసీపీ అక్రమ నిర్మాణాలపై తెదేపా నేతలు మాట్లాడుతుంటే తెదేపా కేంద్ర పార్టీ కార్యాలయంకు అనుమతులు లేవని వైసీపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంకు సిఆర్డిఏ అధికారుల నుండి అనుమతులు తీసుకొని నిర్మాణం చేపట్టారని,గతంలో వైసీపీ నాయకులు తెదేపా కేంద్ర పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని కులగొట్టలని సుప్రీం కోర్టుకు కూడా వెళ్లారాన్నారు.

అన్ని అనుమతులు ఉండటంతో ఎం చేయాలో తెలియక వెనక్కి తగ్గారని చెప్పారు.

ఇంటర్ ఫలితాల్లో

విజ్ఞాన భారతి ప్రభంజనం

విశాలాంధ్ర - చీరాల : జూనియర్ ఇంటర్ ఏప్రిల్ 2024 ఫలితాలలో విజ్ఞానభారతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయప్రభంజనం సృష్టించారు. రాజీలేని క్రమశిక్షణతో పాటు అంకిత భావం కలిగిన నిష్ణాతులైన అధ్యాపక బృందం యొక్క శిక్షణతో పాటు యాజమాన్య మార్గదర్శకత్వమే విద్యార్థుల అత్యున్నత విజయాలకు కారణమని కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మేజర్ తోట రోశయ్య అన్నారు. జూనియర్ ఇంటర్ యం.పి.సి.విభాగంలో శిరిగిరి తను శ్రీచౌదరి 470 మార్కులకు గాను 467 మార్కులు,పింజల చందన 470 మార్కులకుగాను 465 మార్కులు,మంకెన జాక్ విలియం 470 మార్కులకు గాను 465 మార్కులు సంపాధించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ బై.పి.సి విభాగంలో గొర్రెముచ్చు నిర్మలాదాస్ 440 మార్కులకు గాను 427 మార్కులు సంపాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో డైరెక్టర్స్ టి.భూపేంద్రరావు,యమ్ బ్రహ్మయ్య, జి.సుబ్బారావు,అకడమిక్ డైరెక్టర్ జి.రామాంజనేయులు,ప్రిన్సిపాల్ పి.నాగమల్లేశ్వరరావు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - కొత్తపట్నం

టెండరు ప్రకటన ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం.05/2024 **తేది : 26-06-2024**

ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, కొత్తపట్నం గ్రామ పంచాయతీ నందు తేది: **01-07-2024 నుండి 30-06-2025 వరకు** ఒక సంవత్సరమునకు ఈ దిగువ పనులకు నెలవారి కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు **తేది : 01-07-2024న మధ్యాహ్నం 12.00 గంటలకు** సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు టెండరు ధరఖాస్తుకు **రూ.500/-లు** రశీదును జతపరచవలెను. ఏ కారణము చూపకనే టెండర్లు రద్దు చేయుటకు మరియు వాయిదా వేయుటకు గ్రామ పంచాయితీకి పూర్తి అధికారము కలదు.

వ	పని వివరము	పని కాలపరిమితి	ధరావత్తు
1	స్వీపర్లు-8	1-7-2024 నుండి 30-06-2025 వరకు	రూ.500/-
2	టర్న్‌కాక్-2		
3	ఇంజన్‌డ్రైవర్-2		
4	ట్రాక్టర్ డ్రైవర్-2		
5	ఎలక్ట్రీషియన్ - 1		

నిబంధన : కాంట్రాక్టు ఒక సంవత్సరం కాలం వరకు 1-7-24 నుండి 30-6-25 వరకు అమలులో ఉంటుంది. 2) గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతము చెల్లించబడును. 3) కాంట్రాక్టు రద్దు చేయుటకు గ్రామ పంచాయతీకి అధికారము కలదు. 4) కాంట్రాక్టు పని సంతృప్తిగా లేనియెడ అతని స్థానంలో వేరొకరిని నియమించు అధికారము గ్రామ పంచాయతీకి కలదు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి, కొత్తపట్నం గ్రామ సర్పంచ్, కొత్తపట్నం

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయుసీ రాష్ట్ర సమితి సభ్యులు నాగాంజనేయులు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరుచుటకు చేపట్టాల్సిన చర్యలపై మున్సిపల్ కమిషనర్‌తో చర్చించడం జరిగిందని ఏఐటీయుసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు అన్నారు.కమిషనర్‌తో చర్చించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన కార్మికులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు అంగీకరించారని, పట్టణంలో పూర్తి స్థాయిలో పారిశుధ్యాన్ని మెరుగుపరుచుటకు ప్రణాళికను రూపొందించనున్నట్లు కమీషనర్ చెప్పారని తెలిపారు.ఈ సమావేశంలో ఏఐటీయుసీ నాయకులు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, బందారు శ్రీనివాసరావు,సిరంశెట్టి శ్రీనివాసరావు,సిహెచ్. శివశంకర్,ఇజ్రాయిల్,దుర్గారావు,సత్యవతి,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సీఐ నజీర్ బేగ్

విశాలాంధ్ర - రేపల్లె : డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణ సీఐ ఎం.నజీర్ బేగ్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రింగ్‌రోడ్ సెంటర్ నుండి ప్రకాశం రోడ్డు మీదగా పోలీస్ స్టేషన్ వరకు విద్యార్థులతో కలిసి పోలీసు సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వాలే కాకుండా ప్రజలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మత్తు పదార్థాలు వ్యతిరేకతపై సమాజంలో అవగాహన కల్పించాలన్నారు.మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు గురించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఏ.హరిబాబు,పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది,మహిళా పోలీసులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల చేయూత అభినందనీయం

విశాలాంధ్ర - యద్దనపూడి : గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు దాతలు చేయూత అందించటం అభినందనీయమని ఎంఈఓ చెరుకూరి గోపి అన్నారు.మండలంలోని అనంతవరం గ్రామ ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ తదితర మెటీరియల్ పంపిణీ నిర్వహించారు.గ్రామా మాజీ సర్పంచ్ పెరవల్లి కామేశ్వరరావు కుమారుడు పెరవల్లి శ్రీనివాసరావు ఒంగోలులోని కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు.చర్చిరోడ్‌లోని ప్రాథమిక పాఠశాలలో 36 మంది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు.నోట్ బుక్స్,పలకలు,బలపాల ప్యాకెట్లు విద్యార్థులకు అవసరమైన అభ్యసన సామాగ్రిని అందించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో పోటీ ఉంటేనే రాణిస్తారని, చదువులో ఒకరితో ఒకరు పోటీపడి చదవాలన్నారు. దాతల దాతృత్వాన్ని అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహకరించటం అందరూ తమ బాధ్యతగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాసరావు,పి. రవికుమార్, పెదవల్లి సాంబశివరావు,టీచర్ షేక్ నీలోఫర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ భవన నిర్మాణం

- అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు ఇక్కట్లు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని తాలూకా ప్రాంగణంలో గల సమగ్ర శిశు అభివృద్ధి సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం భవన నిర్మాణంపై అంతస్తు పూర్తి చేయకుండా వదిలేయడంతో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు,సూపర్‌వైజర్లు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి చేసిన అధికారులు నిర్మాణ పనులు గత పది సంవత్సరాలుగా ఆపివేయడంతో అంగన్‌వాడీలు ప్రతినెల ప్రాజెక్టు సమావేశాలు జరిగేటప్పుడు 192 మంది కార్యకర్తలు,ఏడుగురు సూపర్‌వైజర్లు హాలులో పట్టడం లేదు,కొంతమంది బయట వరండాలో మరి కొంతమంది ఆరు బయట కూర్చుని సాయంత్రం వరకు కాలక్షేపం చేసి వెళుతున్నారు.అధికారులు చెప్పాలనుకున్న విషయాలను వారికి చెప్పలేకపోతున్నారు.అధికారులు చెప్పే విషయాలు తెలుసుకునేందుకు లోనికి వెళ్లేందుకు ఖాళీ లేక బయట కూర్చో కూర్చున్నవారు బయట నుంచి ఇంటి ముఖం పడుతున్నారు.దీనివల్ల అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు.

పట్టణ మండల పరిధిలోని కార్యకర్తలకు ప్రాజెక్టు సమావేశం పెడితే కొంతవరకు సమస్య లేకుండా ఉంటుంది.అయితే ప్రాజెక్టు మొత్తం ఒకేసారి కలుసుకుని సమస్యలపై చర్చించుకోవడంతో పాటు అధికారుల సూచనలు సలహాలు తీసుకునేందుకు ఒకేసారి రావాలని కార్యకర్తలు అంటున్నారు.ఈ సమస్యకు పరిష్కారం

చూపాలంటే అసంపూర్తిగా ఉన్న పై అంతస్తు మరమత్తులు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తే ఒకేసారి సమావేశం నిర్వహించే అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వం దీన్ని పట్టించుకోకుండా వదిలేసింది నూతన ప్రభుత్వం దీనిపై స్పందించి అంగనవాడీలా సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. కాగా ఈ విషయంపై సిడిపిఓ ఇంచార్జ్ మా ణిక్యంను వివరణ కోరగా నిధులు లేని కారణంగా నిర్మాణం అసంపూర్తిగా ఉండిపోయిందన్నారు.

విద్యార్థులు గురువును దైవంగా భావించాలి

ఇన్‌ఛార్జి డీఈవో జి.వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - చీరాల : ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావిస్తూ తన భవిష్యత్తుకు గురువు అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగలని జిల్లా ఇంచార్జి డీఈవో జి.వెంకటేశ్వర్లు అన్నారు.వాడరేవు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇటీవల స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన పి.రాధారాణి సన్మాన సభ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఎవరికీ కేటాయించనంత సమయాన్ని గురువువద్ద గడుపుతాడని అలా తమ జీవితాలకు ఓ రూపం కల్పించి,తీర్చిదిద్దే గురువులనే ప్రత్యక్ష దైవాలుగా భావిస్తుంటారన్నారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనది,ఉన్నతమైనదని చీరాల మండల విద్యాధికారి పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్నారు.ఉపాధ్యాయుల వైఖరి, ప్రవర్తన, ఆదర్శాలు సమాజానికి మార్గనిర్దేశనం చేస్తాయనీ ఉపాధ్యాయులు విలువలకు ప్రాధాన్య మిచ్చి పిల్లలకు వారి సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఉపాధ్యాయులుగా జీవితాన్ని ఆరంభించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసలు అందుకున్న సర్వేపల్లి రాధాకృష్ణన్, ద్రౌపది ముర్ము వంటి ఉపాధ్యాయ వర్గానికి ప్రతిరూపాలు, ఆదర్శమూర్తులన్నారు.అనంతరం డీఈవో,ఎంఈవోల సమక్షంలో పాఠశాల అధ్యాపక బృందం,కుటుంబ సభ్యులు, బంధువులు,విద్యార్థుల హర్షధ్వానాల మధ్య రాధారాణి,శ్రీరామ చంద్ర మూర్తి దంపతులని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు,వడలి రాధాకృష్ణ,నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి,పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, జయప్రద, నరసింహారావు,సికిందర్ మీర్జాన్,సూరిబాబు, లూకా,దండా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో డయేరియా వ్యాధి విజృంభిస్తున్న నేపథ్యంలో పరిశుభ్రత పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని చీరాల మునిసిపల్ కమీషనర్ చక్రవర్తి అన్నారు.చీరాల స్వర్ణ గేటు వద్ద జరుగుతున్న పరిశుధ్య పనులు కమిషనర్ చక్రవర్తి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియాను రాష్ట్రంలో పెచ్చు రిల్లుతుందని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.వైకుంఠపురంలో కాలువలు పరిశీలించి,శుభ్రపరచాలని సిబ్బందికి సూచనలిచ్చారు.వ్యాధులపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి, వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలని ఇంజినీరింగ్ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

ఘనంగా రోటరీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు రోటరీ క్లబ్ 23వ ఆవిర్భావ దినోత్సవంను స్థానిక రోటరీ భవన్లో ఘనంగా నిర్వహించారు.కేకు కట్ చేసి సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గడిచిన 22 సంవత్సరాల నుండి సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.భవిష్యత్తులో కూడ సేవా కార్యక్రమాలు మరింత ఎక్కువగా నిర్వహిస్తామని తెలిపారు.వృద్ధులకు వీల్ చైర్లు అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సమాజ సేవకురాలు నర్రా లక్ష్మీసుధ, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, పాబోలు ఉదయభాస్కర్,గడ్డిపాటి శ్రీనివాసరావు, కొల్లా నరేంద్ర కుమార్,కోట శ్రీనివాసరావు,కాల్వ సత్యనారాయణ,దండా శ్రీనివాసరావు,పోలిశెట్టి చంద్రం,పాబోలు వెంకన్న,తోకల కృష్ణమోహన్, ఎవి కృష్ణారావు,కోడూరి సుబ్రమణ్యాచారి,వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

చిట్టడవిని తలపిస్తున్న ఖాళీ స్థలాలు

- విష సర్పాలకు నిలయం
- ఆందోళన చెందుతున్న ప్రజలు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని 28 వార్డులు ఉన్నాయి వాటిలో సగానికి పైగా వార్డుల్లో ఉన్న ఖాళీ స్థలాలు పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి విష సర్పాలకు నిలయంగా ఉంటున్నాయి. చిట్టడవిని తలపించే విధంగా ఖాళీ స్థలాలు దర్శనమిస్తున్నాయి. ఖాళీ స్థలాల్లో గుబురుగా పెరిగిన ముళ్ళ పొదలు పిచ్చి మొక్కలు కనిపిస్తున్నాయి. వీటిని నివారించడంలో మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి విష సర్పాల నుండి ప్రజలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.